## మండల లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మెన్ షాలోమ్ అనాధాశ్రమ సందర్శన



3లో


వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త


## ఫైరవీలుకు ప్రయత్నాలు చేస్తున్న ఫెవికాల్ ఉద్యోగులు.

రాష్ట్ర మంత్రివర్గంలో కడపకు చోటు దక్కకపోవడం దారుణం






### చంద్రబాబు నాయుడు క్యాబినెట్ లోకి

# మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

కడపబ్యూరో, జూన్ 12, ప్రభాతవార్త:
ఎట్టకేలకు రాయచోటిని అమాత్య పదవి వరించింది. ఇక్కడ నుండి ఎమ్మెల్యేగా గెలుపొందిన మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి చంద్రబాబు క్యాబినెట్ లో బెర్త్ దొరికింది. బుధవారం జరిగిన మంత్రి వర్గ విస్తరణలో రాముడికి మంత్రి పదవి దక్కింది. అనుహ్యాంగా ఆయనను మంత్రి పదవి వరించింది. దింతో మొదటి సారి రాయచోటికి మంత్రి వర్గంలో చోటు లభించింది. రాయలసీమలో హెమాహేమిలను కాదని మొదటి సారి ఎమ్మెల్యేగా గెలిచిన రాంప్రసాద్‌కు ఆయన పై ఉన్న నమ్మకంతో మంత్రి పదవి కట్టబెట్టారు దింతో రాయచోటి వాసుల్లో హర్షతీరేఖాలు వ్యక్తం అవుతున్నాయి. రాయచోటి చరిత్రను తిరగరాసిన రాముడు మొదటి ప్రయత్నంలోనే మంత్రి స్థాయికి ఎదగడంతో ఆయన అనుచరులు, అభిమానులు తెలుగుదేశం నేతలు సంబరాలు జరుపుకుంటున్నారు అభిమానుల ఆనందోత్స వాలతో రాయచోటి నియోజకవర్గ వ్యాప్తంగా సంబరాలు మిన్నంటాయి రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చిన రాముడు రెండు దశాబ్ధాల కాలంలో ఎన్నో ఆటుపోట్లు ఒడిదుడుకులు ఎదుర్కొన్నారు. 2012 లోజరిగిన రాయచోటి ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున పోటి చేసి ఓడిపోయారు. అయినప్పటికి వెనుకడుగు వెయ్యకుండా నమ్ముకున్న వారికి అండగా నిలిచారు. వైసీపీలో ఉన్న రాంప్రసాద్ రెడ్డికి ఆ పార్టీలో తగిన గుర్తింపు లేకపోవడంతో రెండెల్ల క్రితం తెలుగుదేశం పార్టీలో చేరాడు. పార్టీ పట్ల ఈయన పని తీరు అంకిత భావం ధైర్య సాహసాలుకు మెచ్చి చంద్రబాబు టికెట్ ఇచ్చాడు ఆ నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా వైసీపీ కంచుకోటను బద్దలు కొట్టి విజయం సాధించటంతో ఆయనను మంత్రి పదవి వరించింది. ఈయన తండ్రి దివంగత నాగిరెడ్డి రెండు సార్లు సోదరుడు నారాయణ రెడ్డి రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలుపొందారు. రాయిచోటి రాజకీయాల్లో నాగిరెడ్డికి ఎంతో మంచి పేరు ప్రతిష్టలు ఉన్నాయి తండ్రి ఆశయాలను ఆదర్శంగా తీసుకొని రాజకీయ అరంగెట్రం చేసిన రాంప్రసాద్ రెడ్డి తక్కువ సమయంలోనే ఎక్కువ స్థాయికి ఎదిగాడు ఆయనకు మంత్రి పదవి రావడంతో రాయచోటి అభివృద్ధిపై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు నియోజకవర్గ రూపరేఖలు మారాచడంతో పాటు అన్నమయ్య జిల్లాలో అభివృద్ధి పెరుగుతుందని ఆశిద్దాం.









## మంత్రి పదవుల్లో ఉమ్మడి చిత్తూరుజిల్లాకు మెండిచేయి

### నిరాశుల్లో సీనియర్ టిడిపి ఎమ్మెల్యేలు





మదనపల్లె, జూన్ 12 ప్రభాతవార్త :
మంత్రిపదవి పంపకాల్లో ఉమ్మడి చిత్తూరుజిల్లాకు మొండిచెయి చూపారు. దీంతో జిల్లాలోని టిడిపి సీనియర్ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు నిరాశకు గురయ్యారు. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారాచంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా 25మందికి మంత్రి పదవులు లభించాయి. రాష్ట్రంలో అన్ని జిల్లాలకు మంత్రి పదవుల పంపకాల్లో న్యాయం జరిగినా ఉమ్మడి చిత్తూరుజిల్లాకు మాత్రం అన్యాయం జరిగిందంటూ టిడిపి సీనియర్ నాయకులు బాహుతంగా చెబుకొంటున్నారు. మంత్రిపదవి గ్యారింటి అంటూ ఎన్నికల ప్రచారం నుంచి చెప్పుకొంటున్న పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ్‌రెడ్డికి, పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డికి నిరాశే మిగిలింది. వీరి ఇద్దరిలో ఒకరికి మంత్రి పదవి గ్యారింటీ అంటూ పార్టీలోనే కీలకంగా ఉన్న వ్యక్తులు ఎన్నికల ఫలితాల రోజు నుంచి చెప్పుకోవడం జరుగుతుంది. అలాంటిది ఇద్దరిలో ఒకరికి కూడా మంత్రిపదవి రాకపోవడం ఉమ్మడి చిత్తూరుజిల్లాలో చర్చనీయాంశంమైంది. అమరనాథ్‌రెడ్డి గతంలో మంత్రిగా పనిచేసిన అనుభవం ఉంది. కాబట్టి ఈ సారి మళ్ళీ మంత్రి పదవి వరిస్తుందని వారి అనుచర వర్గం చెప్పుకోవడం జరిగింది. చివరకు ఎలాంటి పదవి దక్కకపోవడంతో వారి అనుచరుల్లో నిరాశ మిగిల్చింది. ఇక మాజీ ముఖ్యమంత్రి సోదరుడు పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డికి కచ్చితంగా మంత్రి పదవి వరిస్తుందని ఇన్నాళ్ళు అందరూ చెప్పుకోవడం జరిగింది. చివరకు ఆయనకు కూడా మంత్రి పదవి లభించకపోవడంతో నిరాశకు గురాయ్యారు. ఉమ్మడి చిత్తూరుజిల్లా నుంచి కుప్పం నియోజకవర్గం ఎమ్మెల్యేగా ప్రతినిధ్యవహిస్తున్న నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడం జరిగింది. ముఖ్యమంత్రే ఉమ్మడి చిత్తూరుజిల్లాకు చెందిన వ్యక్తి కావడంతో మిగిలిన వారికి మంత్రిపదవి ఇవ్వలేదని పార్టీల వర్గాల ద్వారా తెలిసింది. ఇక అన్నమయ్య జిల్లాలోని రాయచోటి ఎమ్మెల్యే మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డికి ఎట్టకేలకు మంత్రిపదవి లభించడంతో జిల్లాలో ఆయన అనుచర వర్గం సంబరాలు జరుపుకొంటున్నారు.

## ముగిసిన వేసవి సెలవులు

### - నేటి నుంచి పాఠశాలలు ప్రారంభం

రాయచోటి, జూన్ 12, ప్రభాతవార్త: వేసవి సెలవులు మంగళవారం ముగిశాయి. నేటి నుంచి ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేటు పాఠశాలలు కూడా పున: ప్రారంభం కావడంతో విద్యార్థుల్లో ఒక రకమైన ఆనందంతో పాటు వారి తల్లిదండ్రుల నుంచి కూడా ఒక రమైన బాధ్యత కూడా మొదలై వారిని వేసవి సెలవుల్లో కాపు కాచుకొని మరి వారిని ఎక్కడకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటిస్తూ రావడంతో ఒక బాధ్యత తప్పిందని ప్రస్తుతం పాఠశాలలో పున: ప్రారంభం కావడంతో విద్యార్తులు పాఠశాలలకు వెళ్లిపోతారని విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా కాస్త ఉపశమనం పొందుతున్నట్లు తెలుస్తోంది. నేటి నుంచి పాఠశాలలు పున: ప్రారంభం అయితే మొదటి రోజునే విద్యార్థులకు కొత్త యూనిఫారాలు, పుస్తకాలు ఇచ్చేందుకు కూడా కొత్తగా ప్రభుత్వం ఏర్పాటు కావడంతో కొద్ది రోజుల్లోనే విద్యార్థులకు ప్రభుత్వం నుంచి అందజేయాల్సి న తదితర సామగ్రి కూడా వెను వెంటనే రావచ్చని తల్లిదండ్రులు చెప్పుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సకాలంలో యూనిఫారాలు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం కూడా వెంటనే చర్యలు తీసుకోవచ్చని ఉపాధ్యాయుల నుంచి తెలిసింది.





## బద్వేలులో నీటి కష్టాలు

: 5 నుంచి 10 రోజుల వరకు తప్పని ఇబ్బందులు


: ప్రతిరోజూ మరమ్మతుల పేరుతో అవస్థలు

: ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడంతో నీటికి ఇక్కట్లు

: అధికారుల అలసత్వం, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం

: పన్నులు కడుతున్నా.. తప్పని ఇక్కట్లు

బద్వేలు, జూన్ 12 ప్రభాతవార్త :
బద్వేలు మున్సిపాలిటీ పరిధిలో నీటి కష్టాలు గత కొద్ది రోజులుగా తీవ్ర ఇక్కట్లకుగురిచేస్తున్నాయి. అదికారుల నిర్లక్ష్యం, పాలకుల అలసత్వం వలన మున్సిపాలిటీలోని 35 వార్డులలోని వారు నీటికోసంగగ్గోలు పెడుతున్నారు. మరమ్మతుల పేరుతో ప్రతి రోజు నీటికి ఇబ్బందులు వస్తుండడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బ్రహ్మం సాగర్ వద్ద నీటి నిల్వలు తగ్గిపోవడమే కాకుండా మోటార్ల రిపేర్లు, ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులు ఇలా పలు రకాలకారణాలతో ఐదు రోజుల నుంచి 10 రోజుల వరకు నీటి కష్టాలు తప్పడం లేదు. కొన్ని వార్డులకు 10 రోజులైనా మున్సిపాలిటీవారు నీరు వదలడం లేదు. మరికొన్ని ప్రాంతాలలో ఐదురోజులకు ఒకసారి వదలే నీటిని వాయిదా వేయడంతో నీటి అవసరాలకుపరుగులు పెడుతున్నారు. మూగ జీవాలు ఉన్న వార్డులు రైతులు అనేక ఇబ్బందులు పడుతూ సమయానికి మనుషులు తప్ప మూగజీవాల కు కూడా నీరు అందించలేని పరిస్థితి ఏర్పడింది. ఒకరోజు మోటార్లు చెడిపోయాయని, మరమ్మతులు చేపట్టాలని చెబుతారు. మరొకరోజు ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఫ్యూజులు పోయాయని చెబుతారు.... మరొకరోజు ట్రాన్స్‌ఫార్మర్‌మరమ్మతులు చేపడుతున్నామని చెబుతారు... మరొక రోజు పైపులైన్ లీకేజీ అయిందని చెబుతారు. ఇలా అనేక కారణాలతోప్రజలకు నీటిని సకాలంలో అందించలేకపోతున్నారు. ఒకానొక దశలో చిన్న చిన్న మరమ్మతులకు కూడా మున్సిపాలిటీడబ్బులు ఖర్చు చేయక కాలయాపన చేసి ఆలస్యంగా నీటిని సరఫరా చేస్తోంది. నాణ్యత లేని మోటార్ల వలన మరమ్మతులు చేయడంలో నిర్లక్ష్యం వలన అధికారులు కాలయాపన చేసినా ఇబ్బందులు పడేది మాత్రం ప్రజలే. ప్రతిరోజూ నీటితోకాలకృత్యాలు అవసరాలు తీర్చుకుంటూ రాత్రి పడుకునేంత వరకు నీటి అవసరం ఉంటుందని తెలిసి కూడా అధికారులు నిర్లక్ష్యం చేస్తే ప్రజలు ఎలా భరిస్తారని పట్టణవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 90వేల మంది జనాభాకు నిత్యం నీటిని సరఫరా చేసుకోవాల్సి న అధికారులు నిర్లక్ష్యం వలన వంతుల ప్రకారం సరఫరా చేసుకుని పదిరోజులకో ఐదు రోజులకోవదిలితే ఎక్కడికి నీటికోసం పరుగులు తీయాలి. 20 శాతం మాత్రమే బోర్లు ఉంటే 80 శాతం ప్రజలు మున్సిపాలిటీ నుంచివచ్చే కులాయి నీటి మీద ఆధారపడి ఉన్నారు. ఇంటిపన్ను, నీటిపన్ను వేగంగా వసూలు చేస్తున్నా సంవత్సరానికి రూ. 2కోట్లకు పైగా బడ్జెట్ వస్తున్నా ఇంత పట్టణానికి నీటి అవసరాలు తీర్చడంలో ఇటు అధికారులు, అటు పాలకులు పూర్తిగా వి ఫ ల వ ం య ్యా ర ని ప్ర జ ల ం మండిపడుతున్నారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. ప్రజా ప్రతినిధులుప్రజా సమస్యలు తెలుసుకోవడంలో నిర్లక్ష్యం వహించడమే కాకుండా అధికారులపై ఒత్తిడి తెచ్చి ప్రజలకు సకాలంలో నీటినిఅందిస్తామనే ఆలోచన గాలికి వదిలేశారు. ఇలా పలు రకాల కారణాలతో గత కొన్ని నెలలుగా బద్వేలు మున్సిపాలిటీలోనీటికోసం ప్రజలు అనేక ఇబ్బందులు పడుతుంటే చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు పాలకులు, అధికారుల తీరుపైఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడంతో ఎన్నిరోజులు పడుతుందో తెలియదు: బ్రహ్మంసాగర్ వద్ద బద్వేలుకు నీటిని సరఫరా చేసే ట్రాన్స్‌ఫార్మర్‌కాలిపోవడంతో నీరు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్తితులలో ఉన్నామని అధికారులు చెబుతున్నారు. కొత్త ట్రాన్స్ ఫార్మర్‌కడప నుంచి తెప్పించి అమర్చిన తర్వాత నీటిని ట్యాంకర్‌కు సరఫరా చేసి ఆ తర్వాత నీటిని అందిస్తామని చెబుతున్నప్పటికీఇది ఎన్నిరోజులు పడుతోందని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికే ఐదురోజులుగా నీరులేక ప్రజలు అవస్థలు పడుతున్నారనిఇలాంటి సమయంలో వారాల కొద్ది నీరు రావంటే ప్రజలు నీటికోసం ఎక్కడికి వెళ్లాలని ప్రశ్నిస్తున్నారు.



కరెంటు సరఫరాను పరిశీలిస్తున్న అధికారులు



ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులు చేపడతున్న సిబ్బంది

# మదనపల్లెలో టిడిపి సంబరాలు

## కేక్‌కట్‌చేసి స్వీట్లు పంపిణీ



మదనపల్లె, జూన్ 12 ప్రభాతవార్త :
ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా బుధవారం పట్టణంలో టిడిపి నాయకులు పెద్దఎత్తున సంబరాలు జరిపారు. కేక్‌కట్‌చేసి స్వీట్లు పంచిపెట్టారు. బెంగుళూరు బస్టాండులో కేక్‌కట్‌చేసి పెద్దఎత్తున టిడిపి జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. బాణసంచాపేల్చి సంబరాలు జరిపారు. నీరుగట్టువారిపల్లె నుంచి ఎన్‌టిఆర్ సర్కిల్, బెంగుళూరు బస్టాండు, అవెన్యూరోడ్డు, చిత్తూరు బస్టాండుల మీదుగా నిమ్మనపల్లె సర్కిల్ వరకు కార్యకర్తలు బైక్‌ర్యాలీ నిర్వహించారు. వీరితో పాటు బిజెపి, జనసేన నాయకులు సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా టిడిపి మైనార్టీ రాష్ట్ర నాయకులు ఎస్ఎ.మస్తాన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా సంబరాలు జరపడం జరిగిందన్నారు. ఇకనుంచి రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. పేదల సంక్షేమం కోసమే టిడిపి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు ఖాజా, మాజీ కౌన్సిలర్లు పులిమహాలక్ష్మి, రాధా, చిన్ని, లతీఫ్, దాదూ పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌కు ప్రత్యేక బస్సుసర్వీసు

## డిపో మేనేజర్ వెంకటరమణారెడ్డి



మదనపల్లె, జూన్ 12 ప్రభాతవార్త :
మదనపల్లె నుంచి హైదరాబాద్‌కు ప్రయాణీకుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సు సర్వీసు నడపనున్నట్లు వన్‌డిపో మేనేజర్ వెంకటరమణారెడ్డి తెలిపారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ హైదరాబాద్-జీడిమెట్ల వెళ్ళే బస్సు ప్రయాణీకుల సౌకర్యార్థం అశోక్‌లైలాండ్ బిఎస్6 పెట్టి ఉన్నామన్నారు. సీటు సీటుకు మధ్యన కాళ్ళు పెట్టుకునేందుకు తగిన స్థలం ప్రతి సీటుకు సెల్‌చార్జర్, ఎల్ఈడిలు ఉన్నాయన్నారు. ఈ బస్సు మదనపల్లె నుంచి రాత్రి7గంటలకు బయలుదేరి హైదరాబాద్ జీడిమెట్లకు ఉదయం 8గంటలకు చేరుతుందన్నారు. అదే విధంగా హైదరాబాద్ జీడిమెట్ల నుంచి సాయంత్రం 6.20గంటలకు బయలుదేరి మదనపల్లెకు ఉదయం 7గంటలకు చేరుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రయాణీకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఆయన డిపో ప్రాంగణం నందు జిఆర్ఈ సమావేశం హైదరాబాద్ డిపో వారికి పెట్టారు. డిపో యొక్క ప్రొపార్మస్, ప్రతి కండెక్టర్ ప్రొపార్మస్ పరిశీలించారు. సర్వీసునందు ఆదాయం పెంచి ఆర్టీసి సంస్థకు తోడ్పాటు ఇవ్వాలని సూచించారు.

## మదనపల్లె పూర్వ విద్యార్థి సత్యకుమార్‌కు మంత్రిపదవి



మదనపల్లె, జూన్ 12 ప్రభాతవార్త :
మదనపల్లె పూర్వ విద్యార్థి, సత్యసాయిజిల్లా దర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్‌కు ఎట్టకేలకు మంత్రి పదవి లభించింది. సత్యకుమార్ మదనపల్లె సమీపంలోని జిఎంఆర్ పాల్‌టెక్నికల్‌లో విద్యాభ్యాసం చేశారు. ఇక్కడి నుంచి ఆయన బిజెపి జాతీయ నాయకులు చల్లపల్లె నరసింహారెడ్డి ద్వారా బిజెపి కేంద్ర మాజీ మంత్రి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు దగ్గర పర్సనల్ వ్యక్తిగా వ్యవహరించారు. ఉపరాష్ట్రపతి పదవినుంచి వెంకయ్యానాయుడు పదవీవిరమణ పొందిన తరువాత బిజెపి జాతీయ రాజకీయాల్లో సత్యకుమార్ కీలకంగా వ్యవహరించారు. బిజెపి జాతీయ కార్యదర్శిగా మూడుసార్లు ఎన్నికై పలు రాష్ట్రాల్లో ఎన్నికల ఇన్‌చార్జ్‌గా వ్యవహరించారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో ధర్మవరం నియోజకవర్గానికి బిజెపి తరపున ఎమ్మెల్యేగా పోటీచేసి గెలిపొందారు. బిజెపి కోటాలో సత్యకుమార్‌కు మంత్రిపదవి వరించింది. బుధవారం ఆయన రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేపట్టారు. సత్యకుమార్‌కు మదనపల్లెలో విడదీయరాని బంధం ఉంది.

## మదనపల్లెలో హెల్పింగ్‌మైండ్‌చే అన్నదానం



మదనపల్లెక్రైం, జూన్ 12 ప్రభాతవార్త :
మదనపల్లెలోని నీరుగట్టువారిపల్లెలోని టమోటా మార్కెట్‌యార్డు వద్ద హెల్పింగ్‌మైండ్స్ ఆధ్వర్యంలో బుధవారం రాటకొండ విజయభాస్కర్‌నాయుడు పుట్టినరోజు సందర్భంగా అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయభాస్కర్ నాయుడు మాట్లాడుతూ మదనపల్లె ప్రాంతాల్లో ఎన్నో సేవలు అందిస్తున్న హెల్పింగ్‌మైండ్స్ సేవలు అభినందనీయమని తమ కుటుంబసభ్యులతో కలసి మార్కెట్‌యార్డు వద్ద అన్నదాన వితరణ నిర్వహించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో రాటకొండ రోజా సెల్వమని, రాటకొండ శ్రావ్య, పురందర్, హెల్పింగ్‌మైండ్ వ్యవస్థాపకులు అబూబక్కర్‌సిద్దిక్, సభ్యులు సాధిక్, సాంబ తదితరులు పాల్గొన్నారు.

## రాముడికి మంత్రి పదవి రావడంతో

## యువకుల్లో ఉత్సాహం



రామాపురం, జూన్ 12, ప్రభాతవార్త: ఏపీ రాష్ట్ర క్యాబినెట్‌లో బుధవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన క్యాబినెట్‌లో రాయచోటి ఎమ్మెల్యే మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డికి మంత్రి పదవి వరించడంతో మండలంలోని చిల్లూరు గ్రామం తెదేపా యువ నాయకులు గాలివీటి సురేంద్రరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని జై రాముడు, జైజై రాముడు అంటూ నినాదాలతో పెద్దఎత్తున బాణాసంచా పేలుస్తూ తమ సంతోషాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా కార్యకర్తలు, అభిమూనులు దేవనాథరెడ్డి, రామకృష్ణగౌడ్, యోగాంజనేయులురెడ్డి, వెంకట రమణారెడ్డి, లక్ష్మయ్య, సహదేవరెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటరమణ, దర్బార్, రమేష్‌కుమార్‌రెడ్డి, ప్రకాష్, ప్రసాద్, మజ్జిగ వెంకటరాంరెడ్డి పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రామరాజ్యం-సుఖ సంతోషాలతో ప్రజలు

## జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు రెడ్డప్పరెడ్డి



నిమ్మనపల్లె, జూన్ 12 ప్రభాతవార్త :
రాష్ట్రంలో నేటినుంచి రామరాజ్యం రాబోతుందని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉంటారని జిల్లా మాజీ ఉపాధ్యక్షులు, మాజీ ఎంపిపి రెడ్డప్పరెడ్డి అన్నారు. బుధవారం రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం సందర్భంగా అన్నమయ్య జిల్లా మండల కేంద్రంలో నిమ్మనపల్లెలోని బస్టాండు ప్రాంతంలో టిడిపి నాయకులు సంబరాలు జరుపుకొన్నారు. ఈసందర్భంగా ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం చంద్రబాబు ప్రమాణ స్వీకారం సందర్భంగా వివిధ రకాల బాణసంచా పేల్చుతూ సంబరాలు చేసుకొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రెడ్డప్పరెడ్డితో పాటు నరేంద్ర, గంగాదర్, రాము, రమణ, రెడ్డప్ప, సోము, రామ్మూర్తి, బాల, మైనార్టీ నాయకులు కార్తీక్, ఆది, బారీ సంఖ్యలో టిడిపి అభిమానులు పాల్గొన్నారు. ఇదే విధంగా మండల ంలోని పలు గ్రామాల్లో టిడిపి అభిమానులు బాణసంచా పేల్చుతూ సంబరాలు చేసుకొన్నారు.

## పులివెందులలో సంబరాలు



పులివెందుల రూరల్, జూన్ 12, ప్రభాతవార్త
: రాష్ట్ర ముఖ్యమంత్రిగా తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు బుధవారం ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా పులివెందులలో తెదేపా అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. పట్టణంలోని 23వ యవార్డులో పట్టణ తెలుగు యువత మాజీ ప్రధాన కార్యదర్శి షేక్ సమద్ ఆధ్వర్యంలో నాల్గవ సారి ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా నూతన కూటమి ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలుపుతూ కేకు కట్ చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కాంబల్లె గంగాధర్‌రెడ్డి, జనసేన నాయకుడు ఉమర్, హుసేన్, జోష్, మహమ్మద్, షఫి, గౌస్, మాలిక్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కౌన్సిలరుకు అండగా నిలుస్తాం



పులివెందుల టౌన్, జూన్ 12, ప్రభాతవార్త : పులివెందులలో ప్రతి కౌన్సిలరుగా అండగా ఉంటామని, తెదేపా నాయకులు పెట్టే ప్రలోభాలకు లొంగవద్దని మున్సిపల్ ఇన్‌ఛార్జి, వైస్‌ఛైర్మన్ వైఎస్ మనోహర్‌రెడ్డి అన్నారు. పులివెందుల మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ఛైర్మన్ వరప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలలో ప్రజాతీర్పును గౌరవిస్తున్నట్లు తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఓటమి బాధాకరమైనప్పటికీ ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసావహిస్తున్నట్లు తెలిపారు. పులివెందుల నియోజకవర్గం అభివృద్ధి కోసం ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన ప్రోత్సాహాన్ని కొనసాగించేందుకు కొత్త ప్రభుత్వంలోని నాయకులు కృషిచేయాలన్నారు. పులివెందుల మున్సిపాలిటీకి సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాల అజెండాను కౌన్సిల్ ముందు ఉంచి ఆమోదింపచేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

## వేంపల్లె పంచాయతీకి

## ఈవో నాగభూషణ్‌రెడ్డి సేవలు అవసరం



వేంపల్లె, జూన్ 12, ప్రభాతవార్త : వేంపల్లె గ్రామ పంచాయతీ అభివృద్ధికి గతంలో ఈవోగా పనిచేసిన నాగభూషణ్‌రెడ్డి సేవలు అవసరం అని వేంపల్లె ప్రజలు కోరుతున్నారు. గత తెదేపా ప్రభుత్వ హయాంలో ఈవోగా పనిచేసిన ఎ.నాగభూషణ్‌రెడ్డి అటు ప్రజారోగ్యంపైన, ఇటు పంచాయతీ ఆస్తులను రక్షించేందుకు చాలా కృషి చేశారని ప్రజలు చర్చించుకుంటున్నారు. పందులను వేంపల్లె బయటకు తరలించడంలోను, పాపఘ్నినదిలో ఫిల్టర్ల వద్ద ఇసుక అక్రమ రవాణా అరికట్టడంలోను, కల్తీ మాంసాన్ని, ధరల నియంత్రణలోను కీలకంగా వ్యవహించారు. పనుల నిమిత్తం కార్యాలయం చుట్టూ తిప్పుకోకుండా వేగవంతంగా సేవలు అందించిన వ్యక్తిగా ఆయన పేరు పొందారు. పంచాయతీకి మూడుసార్లు బెస్ట్ పంచాయతీగా నిలిపిన ఘనత ఆయనదే. ఇలాంటి ముందు చూపు ఉన్న అధికారి వస్తే గ్రామ పంచాయతీ మరింత అభివృద్ధి చెందుతుందని, అధికారులు స్పందించి ఈయనను వేంపల్లె ఈవోగా నియమించాలని ప్రజలు కోరుతున్నారు.

## రాష్ట్ర మంత్రివర్గంలో

## కడపకు చోటు దక్కకపోవడం దారుణం



వేంపల్లె, జూన్ 12, ప్రభాతవార్త : నూతనంగా కొలువుదీరిన రాష్ట్ర మంత్రివర్గంలో కడప జిల్లాకు చోటు దక్కకపోవడం దారుణం అని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. వేంపల్లెలో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. మంత్రివర్గంలో అన్ని జిల్లాలకు ప్రాతినిధ్యం ఇచ్చారని, కేవలం కడప జిల్లాకు మాత్రమే ప్రాతినిధ్యం లేదన్నారు. జిల్లాలో టీడీపీతో పాటు మిత్రపక్షమైన బీజేపీ తరపున గెలిచిన ఎమ్మెల్యేలు ఉన్నారన్నారు. కానీ ఎవరికీ మంత్రిపదవి ఇవ్వలేదన్నారు.

## రామోజీరావు మృతి పత్రికా రంగానికి తీరనిలోటు



వేంపల్లె, జూన్ 12, ప్రభాతవార్త : అక్షరయోధుడు, ఈనాడు గ్రూపు సంస్థల ఛైర్మన్ రామోజీరావు మృతి పత్రికా రంగానికి తీరని లోటు అని వేంపల్లె పాత్రికేయులు అన్నారు. బుధవారం వేంపల్లెలోని నాలుగురోడ్ల కూడలిలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి వారు నివాళులర్పించారు. జర్నలిజంలో నూతన ఒరవడిని ప్రవేశపెట్టిన ఘనత ఆయనదే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు మధుసూధన్‌రెడ్డి, మహబూబ్‌బాషా, గోపాల్, శ్రీనాథ్‌రెడ్డి, గఫార్, శివకేశవరెడ్డి, రఘునాథరెడ్డి, మారుతి, రమేష్, నాగేష్, బ్రహ్మం, రవి, రహీం, ఖదీర్, ఫాస్టర్ రవికుమార్, సుబ్బారెడ్డి, ఉత్తమారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్టలో టిడిపి నాయకుల సంబరాలు

ఒంటిమిట్టజూన్12ప్రబాతవార్త:
ఒంటిమిట్టలో మండల టిడిపి నాయకుల సంబరాలు ఆంబరాన్ని ఆంటాయి. రాష్ట్ర ముఖ్యమంత్రిగా నాలుగవసారి నారాచంద్రబాబునాయుడు బాద్యతలు చేపట్టడంతో టిడిపి నాయకులు సంబరాలు చేశారు. స్వీట్లుపంఫిణి చేశారు. కేకును కట్ చేశారు. బారీగా బాణా సంచాను కాల్చారు. ఈసందర్భంగా రాష్ట్ర మాజీ డైరక్టర్ కోమరా వెంకటసరసయ్య మాట్లాడుతూరాష్ట్రంలో రాక్షస పాలన పోయిందన్నారు. రాష్ట్ర ఆభివృద్ది చంద్రబాబునాయుడు తోనే సాద్యమన్నారు.రాష్ట్ మంత్రిగా బాద్యతలు చేపట్టిన రాయచోటి ఎమ్మేల్యే రాంప్రసాద్‌రెడ్డికి ఆయన శుబాకాంక్షలు తెలియజేశారు. ఆలాగే ఒంటిమిట్టలోని తన నివాసం వద్ద రాష్ట్ర మైనారిటి నాయకుడు డాక్టర్ జిలానీ భాషా ఆద్యర్యంలో సంబరాలు చేశారు. స్వీట్లు పంఫిణీ చేశారు.
బారీగా బాణా సంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు మామిడి శ్రీనివాసులు,శ్రీహరి, రఘునాద్‌రెడ్డి, మురళీమెహన్,దత్తాత్రేయులు,మబూసుబాన్,డాక్టర్ శివకుమార్, చంద్రా,బివిరమణ,మునగపాటిరమణ, న్యాయవాది ఆదినారాయణ,మౌలాలి,వెంకటేశ్వర్లు,శ్రీనివాసులరెడ్డి, రాజారెడ్డి, రామ కృష్ణయ్య,పసుపులేటి వెంకటరమణ, చాంద్‌బాషా,వెంకటరమణతదితరులు పాల్గోన్నారు.

## మెడికల్ కళాశాలలో

## ఎలక్ట్రోకన్వల్సిన్ థెరఫి సేవలు



మదనపల్లెక్రైం, జూన్ 12 ప్రభాతవార్త :
మదనపల్లె ప్రభుత్వ సర్వజన భోదనా ఆసుపత్రిలోని మానసిక వైద్య విభాగంలనో బుధవారం ఎలక్ట్రోకన్వల్సిన్ థెరిఫి( ఈసిటి) సేవలు ప్రారంభించినట్లు డాక్టర్లు తెలిపారు. మానసిక జబ్బులతో బాధపడేవారు, ఆత్మహత్యలాంటి ఆలోచనలు ఉన్నవారికి ఈ చికిత్స ఉపకరిస్తుందన్నారు. మానసిక సమస్యలు ఆందోళన, దగులు వంటి సమస్యలతో భాదపడేవారిని కుటుంబసభ్యులు ఆసుపత్రిలోని మానసిక వైద్యనిపుణులను సంప్రదించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో మానసిక వైద్యులు డాక్టర్ విష్ణు, డాక్టర్ రాధిక, సైకాలజిస్టు అలేఖ్య, ఎస్ఆర్ జ్యోత్స్నలను, ఎస్ఎం.రాజు, సూపరింటెండెంట్ పద్మాంజలి, ఆర్ఎంఓ ప్రసాద్‌రాజు, మత్తు విభాగాదిపతి డాక్టర్ రమేష్, ప్రమీల నర్సింగ్ సూపరిండెంటెండ్‌లు మంజుల, హేమలత, నాగశ్రీ, హెడ్‌నర్స్ జయప్రభలు పాల్గొన్నారు.

## మిన్నంటిన తెలుగుతమ్ముళ్ళసంబరాలు



పెద్దమండ్యం జూన్ 12 ప్రభాతవార్త
నారాచంద్రబాబు.పవన్‌కళ్యాణ్ బుధవారం ముఖ్యమ ంత్రులుగా ప్రమాణస్వీకారం చేయడంతో పెద్దమండ్యంలో తెలుగుతమ్ముళ్ళు, జనసేనకార్యకర్తలు,నాయకులు పెద్దఎత్తున టపాకాయలుకాల్చి సంబరాలు జరుపుకున్నారు.స్వీట్లు పంచిపెట్టారు. చ ంద్రబాబు,పవన్‌కళ్యాణ్,లోకేష్‌జిందాబాద్‌అంటూ నినాదాలుచేశారు.రామరాజ్యం రానున్నదని టిడిపి గెలిచిన రోజునుండివర్షాలు ప్రతిరోజు పడడంతో రైతుల్లో,ప్రజల్లో ఆనందోత్సవాలు వెల్లివిరుస్తు నాయని కొనియాడారు.అరాచకపాలనకు చరమ గీంతంపాడి వైసీపిని శాశ్వితంగా భూస్తాపితం చేశారని అన్నారు.ఇకనుండి సమర్ధవంతమైన పాలనఅందించడానికి బాబు,పవన్,లోకేషల ఎముందుం టారన్నారు.ఈకార్యక్రమంలో మా జిమండల ఉపాధ్యక్ష్యుడుహా షీంసాహెబ్,న ారాశ్రీనివాసులు,గంగాధర,మహీంద్ర,చిన్నరెడ్డిబాషా ,జనసేననాయకులు,అష్రాప్,నాగూర్‌బాషా,హర్షా,తదితరకార్యకర్తలు సంబరాల్లో పాల్గొన్నారు.

# మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వడం హర్షనీయం

## - దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు

## - మాజీ కోఆప్షన్ సభ్యులు సలావుద్దీన్



రాయచోటి, జూన్ 12, ప్రభాతవార్త: రాయచోటి ఎమ్మెల్యే మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మంత్రిగా రావడం పట్ల రాయచోటి నియోజకవర్గ వాసిగా హర్షం వ్యక్తం చేస్తున్నట్లు మాజీ కోఆప్షన్ సభ్యులు సలావుద్దీన్ అన్నారు. బుధవారం పట్టణంలోని బండ్లపెంట దర్గాలో రాంప్రసాద్‌రెడ్డికి మంత్రి పదవి రావడంపై ముస్లింలతో కలిసి ఆయన ప్రత్యేక ప్రార్థనలు చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి 30 సంవత్సరాల నుంచి పరిచయం ఉందని మంత్రి పదవి రావడం పట్ల చాలా సంతోషమైన విషయమని ఈ ప్రాంతం మరింత అభివృద్ధి అయ్యేందుకు చాలా ఉపయోగపడుతుందన్నారు. గతంలో రాంప్రసాద్‌రెడ్డి అక్క శ్రీలత ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు కూడా మండిపల్లి కుటుంబం వెంట తను నడవడం జరిగిందన్నారు. మాజీ సీఎం జగన్, మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, రాయచోటి ముస్లింలను 4 సార్లు మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకొని ముస్లింలను మోసం చేశారన్నారు. మండిపల్లి కుటుంబం గతంలో కూడా ముస్లింలకు అండగా ఉండిందన్నారు. నియోజకవర్గంలో ఇంత వరకు మంత్రి పదవి ఎవరు చూడలేదన్నారు. నియోజకవర్గంతో పాటు జిల్లాను చరిత్రలో నిలిచిపోయే విధంగా రాంప్రసాద్‌రెడ్డి అభివృద్ధిని చేస్తారన్నారు. రాబోయే రోజుల్లో ముస్లింలు అందరం కలిసి రాయచోటిని అన్ని విధాలా అభివృద్ధి చేసుకోవడానికి మనం కలిసి మెలసి పని చేస్తామన్నారు. అనంతరం మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ చెన్నూరు అన్వర్ బాషా మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కంచుకోటగా ఉన్న 4 సార్లు గెలిచినా శ్రీకాంత్‌రెడ్డిని రాంప్రసాద్‌రెడ్డి ఓడించడం సంతోషకరమన్నారు. ఈ గెలుపును చంద్రబాబు నాయుడు గుర్తించి రాయచోటికి మంత్రి పదవి ఇవ్వడం జరిగిందన్నారు. చంద్రబాబునాయుడు అడగకుండానే రాయచోటికి మంత్రి పదవి ఇవ్వడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు ఆసీఫ్ అలీ ఖాన్, మసూద్ అలీఖాన్, గయాజ్ అలీఖాన్, ఖాదర్ హుసేన్ బాషా, వహీద్, గౌస్, దర్గా కమిటీ మెంబర్ ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు తమ్ముళ్లు సంబరాలు



లక్కిరెడ్డిపల్లె, జూన్ 11, ప్రభాతవార్త:
రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు నాలుగోసారి ప్రమాణ స్వీకారం చేయడం రాయచోటిలో కంచుకోట ను బద్దలు కొట్టిన మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి పదవి చేపట్టబోతున్న రాయచోటి ఎమ్మెల్యే మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ లక్కిరెడ్డిపల్లి మూడు రోజుల కూడలిలో తెదేపా శ్రేణులు బుధవారం సంబరాలు చేసుకున్నాయి.ఎస్ఎండి షఫీ నాయక్ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయం నుంచి మూడు రోడ్ల కూడలి వరకు ఊరేగింపుగా తరలివచ్చి కేక్ కట్ చేసి బాణసంచా పేల్చుతూ జై చంద్రబాబు జై మండిపల్లి అంటూనినాదాలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు జిల్లాఓ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నాయకత్వం తప్పనిసరి అన్నారు.దీంతో ప్రజలు ఎన్డీయేకు పట్టం కట్టారని పెర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,వై రవీంద్ర యాదవ్ కావలి ఆంజనేయులు,సంజీవ్ రాజు వల్లూరు రెడ్డప్పరెడ్డి,మురళీధర్ రెడ్డి,కిట్టు,అచిరాజు మస్తాన్ తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రులకు శుభాకాంక్షలు తెలిపిన అమీర్‌బాబు



కడప వైద్యవిభాగం, జూన్ 12, ప్రభాతవార్త: విజయవాడలోని మంత్రులు కింజరపు అచ్చెన్నాయుడు, ఎన్ఎండీ ఫరూక్, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని బుధవారం తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఎస్.అమీర్‌బాబు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి నాసర్ అలీ, కడప తెలుగు యువత నగర మాజీ అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, తెలుగు యువత నూర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## వరద విజయంపై టెంకాయలు కొట్టి హర్షం



ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 12, ప్రభాతవార్త: ప్రొద్దుటూరు శాసనసభ్యునిగా నంద్యాల వరదరాజుల రెడ్డి ఆరవసారి విజయదుందుభి మోగించడం పట్ల ఆయన అభిమానులుప్రొద్దుటూరు హౌసింగ్ బోర్డులోని పెద్దమ్మ చెట్టు వద్ద నంద్యాల రామకృష్ణారెడ్డి(ఎన్ఎన్ఆర్) ఆధ్వర్యంలో 101 టెంకాయలు కొట్టి తమ మొక్కును తీర్చుకొని ఆనందాన్నిపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సాకం నాగేశ్వర్ రెడ్డి, సానెపల్లి కృష్ణారెడ్డి, నల్లదిమ్మ్మ తిరుమలరెడ్డి పాల్గొన్నారు. ఈ సంధర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరుఎమ్మెల్యేగా వరదరాజుల రెడ్డి ఆరవసారి విజయం సాధించి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారోత్స వానికి హాజరుకావడం పట్ల తమ ఆనందానికి అవధులులేవన్నారు.

## మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బయోడేటా..



రాయచోటి, జూన్ 12, ప్రభాతవార్త: అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం - మంత్రి.. మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, విద్యార్హతలు - బీడీఎస్, వివాహం - అయ్యింది. సంతానం - ఇద్దరు. రాజకీయ అనుభవం - 2003లో కాంగ్రెస్ పార్టీ నుంచి రాజకీయ ప్రస్తానం మొదలు పెట్టారు. వీరి తండ్రి మండిపల్లి నాగిరెడ్డి 1985, 89 సంవత్స రంలో రాయచోటి ఎమ్మెల్యేగా పని చేశారు. మంత్రి రాంప్రసాద్‌రెడ్డి సోదరుడైన మండిపల్లి నారాయణరెడ్డి రెండు సార్లు 1993, 1994లో రాయచోటి ఎమ్మెల్యేగా పని చేశారు. రాంప్రసాద్‌రెడ్డి అక్క మిన్నంరెడ్డి శ్రీలతరెడ్డి 2004లో రాయచోటి నుంచి కాంగ్రెస్ పార్టీ తరుపు పోటీ చేసి ఓడిపోయారు. రాంప్రసాద్‌రెడ్డి తల్లి మండిపల్లి సుశీలమ్మ చిన్నమండెం మండలం ఎంపీపీగా పనిచేశారు. రాంప్రసాద్‌రెడ్డి కుటుంబ నేపథ్యం మాజీ ఎమ్మెల్యే నాగిరెడ్డికి నలుగురు సంతానం. వవీరిలో ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు. వీరిలో కవల పిల్లలు ఒకరు మండపల్లి రాంప్రసాద్‌రెడ్డి, మరొకరు లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి. రాంప్రసాద్‌రెడ్డి రాయచోటి శాసనసభకు ఎన్నికై కూటమిలో మంత్రి పదవి సాధించారు. ఆయన రాయచోటి నియోజకవర్గంలోని మారుమూల గ్రామమైన చిన్నమండెం మండలంలో పుట్టి శాసనసభకు ఎన్నిక కావడమే కాకుండా మంత్రి పదవి దక్కించుకోవడంతో చిన్నమండెం గ్రామంలోని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అలాగే మంత్రికి అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## అమాత్యు పదవి రాముని వరించడంతో సంబరాలలో తెలుగు తమ్ముళ్లు





చిన్నమండెం, జూన్ 12, ప్రభాత వార్త :
రాయచోటి నియోజకవర్గం ప్రజల చిరకాల స్వప్నం అమాత్య యోగం మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి రూపంలో రావడంతో నియోజకవర్గ ప్రజలకు, తెలుగు తమ్ముళ్ల ఆనందాలకు అంవదులు లేవనే చెప్పవచ్చు. ఆయన స్వగ్రామం అయిన చిన్నమండెం మండలంలో తమ ప్రాంత వాసికి రాష్ట్ర మంత్రివర్గంలో అవకాశం కల్పించడంతో మండల కేంద్రంలోని ముఖాన్ వద్ద రాముడు ప్రమాణ స్వీకారం చేస్తుండగా ఆయన అభిమానులు తెలుగు తమ్ముళ్లు బాణసంచాలు పేలుస్తూ కేక్ కట్ చేశారు. మిఠాయిలు తినిపించుకుని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. రాయచోటి రామునికి నినాదాలు చేస్తూ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న రాయచోటిలోని మన మాస్ లీడర్ యువ నాయకుడు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి రాష్ట్రానికే పరిచయం చేశాడని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రపంచ బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవం

## నిర్బంధ కార్మికుల రక్షణ మరియు పునరావాస కార్యక్రమాలు

కడప లీగల్, జూన్ 12, ప్రభాతవార్త: నిర్బంధిత కార్మికుల రక్షణ మరియు పునరావాసం కార్యక్రమాలు అలాగే ప్రపంచ బాల కార్మికుల వ్యతిరేక దినోత్స వం సందర్భంగా బుధవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం, సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబాఫకృద్దీన్ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఆయన సూచనల మేరకు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులు, లేబర్ డిపార్ట్‌మెంట్ అధికారులు, జిల్లా శిశు సంక్షేమ శాఖాధికారుల సహకారంతో నిర్బంధిత కార్మికుల రక్షణ మరియు పునరావాసం కార్యక్రమాలకు సంబంధించి మాసాపేటలో గల కమల్ ఆటో గ్యారేజీ, పెట్రోలు బ ంకులు, షాపులు, తులసీ కాంప్లెక్స్ ఆర్కే ఆటో వర్క్‌షాప్‌లు, బిస్మిల్లా నగర్‌లో లేబర్ డిపార్ట్‌మెంట్ అధికారులు, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి మరియు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటరీలు రెస్క్యూ మరియు ప్రపంచ బాల కార్మికుల వ్యతిరేక సదస్సు పై ప్రసంగించారు. పిల్లలను వారి వయసు ధ్రువీకరణ పత్రాలు తీసుకొని షాపుల్లో పనికి ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.మనోహర్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ అధికారులు మునిస్వామి, శ్రీనివాసులు, డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి సుభాష్, ఎల్‌పీవో సునీత, పారా లీగల్ వాలంటరీలు శ్రీనివాసులు, విష్ణు, మహిళా పోలీసులు, షాపు యజమానులు మరియు కార్మికులు పాల్గొన్నారు.

## రామోజీరావు సేవలు చిరస్మరణీయం పీలేరు ప్రెస్‌క్లబ్ సభ్యులు

పీలేరు, జూన్ 12 ప్రభాతవార్తః రామోజీగ్రూప్ సంస్థల అధినేత దివంగత రామోజీరావు సేవలు చిరస్మరణీయమని పీలేరు ప్రెస్‌క్లబ్ సభ్యులు అన్నారు. ఈసందర్భంగా బుధవారం ప్రెస్‌క్లబ్ సభ్యులు ఆధ్వర్యంలో స్థానికవీఎస్ నర్తనశాలలో రామోజీరావు స్మారక సమావేశం జరిగింది. ప్రెస్‌క్లబ్ సభ్యులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ చెరుకూరి రామోజీరావు ఒక భారతీయ వ్యాపారవేత్త, రామోజీగ్రూపు సంస్థల అధినేత , ఒక తెలుగు దినపత్రికకు వ్యవస్థాపకుడు, ప్రధాన సంపాదకుడు, ప్రచురణకర్త, మహాశక్తి మార్గదర్శి చిట్‌ఫండ్, ప్రియాఫుడ్స్ , కళాంజలి తదితర సంస్థల అధినేత చిన్నప్పటి నుంచి ఆయనకు విద్య
మీద, విజ్ఞానంపై గొప్ప ఆసక్తి ఉండేది. ఈఆసక్తిని ఆయన జీవితాంతం కొనసాగించి ఎన్నో విజయాలు సాధించారు. రామోజీరావు వ్యాపార రంగంలో ప్రవేశించి ఎన్నో సంస్థలను స్థాపించారు. సామాజిక సేవకుడు రామోజీరావు, ప్రజల కోసంఅనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రపంచంలోనే అతిపెద్ద చలనచిత్ర నిర్మాణ సంస్థ రామోజీ ఫిలింసిటీని హైదరాబాదులో నిర్మించారు. అనేక భారతీయబాషా చలన చిత్రాలు రామోజీ ఫిలింసిటీలో రూపుదిద్దుకున్నాయి. రామోజీ నైపుణ్యాలు, పట్టుదల
కషి అద్భుతమైనవని ఆయన నాయకత్వం సమర్థత మనందరికి స్ఫూర్తిదాయకమన్నారు. రామోజీరావు అందరికి ప్రేరణగా నిలిచారు.



ఈకార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ సభ్యులు మల్లెల జాకీం హుస్సేన్, పఠాన్‌జాకీర్, జానం గంగిరెడ్డి, మయూరినాథ్‌శర్మ, నాగరాజు, మస్తాన్, రమణారెడ్డి, రవికిషోర్, తులసికష్ణ, రామాంజులు, లోకనాథం, రవి, గోపి, తిరుమలయ్య, హరీష్, మధు తదితరులు పాల్గొన్నారు.

# మండల లీగల్ సర్వీస్ అథారిటీ ఛైర్మెన్ షాలోమ్ అనాధాశ్రమ సందర్శన




బద్వేలు లీగల్, జూన్ 12 ప్రభాతవార్త : ప్రపంచ బాల కార్మిక (వ్యతిరేక) దినోత్స వం పురస్కరించుకొని మండల లీగల్ సర్వీస్ అథారిటీ ఛైర్మెన్ మరియు బద్వేలు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి.గాయత్రి బుధవారం పట్టణంలోని సుమిత్రా నగర్‌లో గల షాలోమ్ ఆర్ఫన్ చిల్డ్రన్ ఛారిటబుల్ ట్రస్టు తరుపున నిర్వహించుచున్న అనాధాశ్రమమును సందర్శించారు. అనంతరం అక్కడి అనాధ పిల్లల యోగ క్షేమాలు, వారి యొక్క వసతి, ఆరోగ్యము మొదలగు విషయాలను క్షుణ్ణంగా తెలుసుకొని వారి ఆహార, విహారాదులను కూడా విచారించి అనాధాశ్రమ నిర్వాహకురాలైన దేవసుధకు తగు సూచనలు ఇస్తూ అక్కడి అనాధ పిల్లల సంరక్షణ వగైరాల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రపంచ బాల కార్మిక (వ్యతిరేక) దినోత్స వము గురించి మాట్లాడుతూ 2002వ సంవత్సరం జూన్ నెల 12వ తేదీన ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ (ఐఎల్ఓ) జెనీవాలోని ప్రధాన కార్యాలయంలో బాల కార్మిక వ్యతిరేక దినోత్స వాన్ని మొట్టమొదటి సారిగా మొట్టమొదటి రోజుగా స్థాపించినదని, ప్రపంచ బాల కార్మిక (వ్యతిరేక) దినోత్స వం బాల కార్మికులకు వ్యతిరేకంగా బాల కార్మికులను అరికట్టడానికి ప్రపంచ పిలుపును ప్రోత్స హించడానికి మరియు విస్తరించడానికి స్థాపించినదని, 1987 నుండి భారత కేంద్ర ప్రభుత్వం బాలల ఉపాధిపై జాతీయ విధానాన్ని మన రాష్ట్రంతో పాటు దేశంలోని అన్ని రాష్ట్రాలలో పటిష్ఠంగా అమలు చేసిందని, ఉపాధికి గురైన పిల్లలు మరియు యుక్త వయసులోని వారి పునరావాసంపై దృష్టి సారించిందని, ఇది బాధిత కుటుంబాలకు వారి ఆర్థిక అవకాశాలను మెరుగుపరచడంలో సహాయం చేయడం ద్వారా పేదరికం యొక్క అంతర్లీన కారణాలను కూడా పరిష్కరిస్తుందని, కాలక్రమేణా బాల కార్మికులను తగ్గించడంలో గొప్ప పురోగతిని సాధించినప్పటికీ ఇటీవలి సంవత్స రాలలో ప్రపంచ పోకడలు తిరగబడుతున్నాయని, బాల కార్మికులను అన్ని రకాలుగా నిర్మూలించే కార్యక్రమాలను వేగవంతం చేయడంలో గల ప్రయత్నాల కీలక అవసరం మనందరిపై ఎంతగానో ఉందని నొక్కి చెప్పారు. బాల కార్మికులను గుర్తించి వారికి పునరావాసం ఏర్పాటు చేయడం, వారి విద్యా వికసనానికి ప్రతి ఒక్కరూ తమ వంతు పాటుపడాలని, సమాజంలోను, గ్రామాలలోను, పట్టణములలోను, రాష్ట్రములోను, దేశములోను మరియు ప్రపంచములో కూడా ఏ ఒక్క బాల కార్మికున్ని ఆయా పనులలో నియుక్తులను చేయక వారి యొక్క యోగ క్షేమాలను గుర్తించి వారి పురోభివృద్ధికి పాటుపడి దేశ సమైఖ్యతకే కాక, ప్రపంచ బాల కార్మిక నిర్మూలనకై ఎంతగానో కృషి చేయవలసిన బాధ్యత ప్రతి ఒక్క పౌరునిపై ఉందని ఉటంకిస్తూ అక్కడి అనాధ పిల్లలకు పండ్లు, ఫలహారాలను పంచి బాల కార్మిక నిర్మూలన, ఇందును గురించిన విశిష్టతను సుస్పష్టంగా వివరించారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు, సిబ్బంది మరియు మండల లీగల్ సర్వీస్ అథారిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## చంద్రబాబు మంత్రి వర్గం ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా కేకు కట్‌చేసి హర్షం తెలుపుతున్న తెదేపా శ్రేణులు




పీలేరు, జూన్ 12 ప్రభాతవార్తః అంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా పీలేరు నియోజకవర్గంలోని తెదేపా, జనసేన, బీజేపీ శ్రేణులు, కార్యకర్తలు అభిమానులు కేకు కట్‌చేసి హర్షం వ్యక్తం చేశారు. పట్టణంలోని రిజిస్ట్రేషన్ కార్యాలయం ఎదురుగా తెదేపా శ్రేణులు మల్లెల రెడ్డిబాషా, మహబూబ్, షరీఫ్, సాదిక్, షరీఫ్ ఆధ్వర్యంలో ఘనంగా కేకు కట్‌చేసి రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు, ఆయనతో పాటు పలుశాఖల మంత్రులుగా ఎన్నికైన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర సీఎంగా పగ్గాలు చేపట్టడంతో రాష్ట్ర అభివద్ధితో పాటు రూపురేఖలు మారనున్నాయని ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో చెన్నాకాలనీ హరి, కాలేషా, రమాదేవి, చంద్రలేఖ,జిలాని, రమేష్, వెంకటరమణ, అప్స ర్‌బాషా, దేవరాజులునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## టీబీ అంతానికి పెద్దలు సహకరించాలి



పీలేరు, జూన్ 12 ప్రభాతవార్తః క్షయవ్యాధి వ్యాప్తిని సమూలంగా నిర్మూలించే బీసీజీ ముద్ర సూది ని గుర్తించిన పెద్దలు అందరూ టీకా వేసుకుని టీబీ అంతానికి సహకరించాలని పీహెచ్‌సీ తలపుల ప్రధాన వైద్యాధికారి రమేష్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. బుధవారం గూడరేవుపల్లె గ్రామంలో ఆరోగ్య ప్రధాత పెద్దలకిచ్చే బీసీజీ టీకా అంశంపై అవగాహప ర్యాలీ కార్యక్రమం డాక్టర్ వారి బందంతో కలిసి నిర్వహించారు.
ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా అమలయ్యే ఇప్పటి వరకు కేవలం శిశువులకు మాత్రమే బీసీజీ వ్యాక్సిన్ ఇస్తుండగా నేడు క్షయవ్యాధి నిర్మూలనే ప్రధాన లక్ష్యంగా తొలిసారిగా ఇంటింటి సర్వేలో గుర్తించిన 18 ఏళ్ల పైబడిన టీబీ వచ్చే అవకాశం ఉందని గుర్తించిన 60 సంవత్స రాలు పైబడిన వారికి మద్యం తాగే వారికి పొగ ఉత్పత్తులు వాడే వారికి నిర్దేశించిన సూక్ష్మ ప్రణాళిక వారిగా శిక్షణ పొందిన సిబ్బందిచే మూడు నెలల్లో బీసీజీ టీకా లబ్దిదారులకు వారి నివాస ప్రాంతంలోనే ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పర్యవేక్షకులు పవన్, కొండయ్య, శ్రీనివాసులు, ఫేమున్నీసా, లావణ్య, రత్నం, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీట్ పరీక్షని రద్దుచేసి మరోసారి నిర్వహించాలి నీట్ పరీక్షా ఫలితాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి జిల్లా అధ్యక్షులు సాయి సంపత్‌కుమార్




పీలేరు, జూన్ 12 ప్రభాతవార్తః ఎన్ఎస్‌యుఐ జాతీయ కమిటీ పిలుపులో భాగంగా ఎన్ఎస్‌యుఐ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయిసంపత్‌కుమార్‌ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్ ముందు నీట్ పరీక్షని రద్దుచేసి మరోసారి నిర్వహించాలని అదేవిధంగా నీట్ పరీక్షని రద్దుచేసి మరోసారి నిర్వహించాలని , నీట్ పరీక్షా ఫలితాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ఎన్ఎస్‌యుఐ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయిసంపత్‌కుమార్ మాట్లాడుతూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఈనెల 4న విడుదల చేసిన నీట్ పరీక్ష ఫలితాలలో అనేక అవకతవకలు జరిగాయని ఆరోపించారు. దేశ వ్యాప్తంగా 67 మంది విద్యార్థులకు 720 మార్కులుకు 720 మార్కులు రావడం అందులో ఆరుగురు విద్యార్థులు హర్యానాలోని ఒకే సెంటర్‌కి సంబంధించినవారు కావడం అనేక అనుమానాలను కలిగిస్తున్నది కావున వెంటనే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నీట్ పరీక్షని విడుదల చేసినఫలితాలను రద్దుచేసి మరోసారి నిర్వహించాలని డిమాండు చేశారు. ఈనీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే నీట్ పరీక్షని రద్దుచేయాలని దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు డిమాండు చేస్తున్నప్పటికి కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. నీట్ పరీక్ష వల్ల వేలాదిమంది ప్రతిభగల విద్యార్థులు మెడికల్ విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈవిద్యాసంవత్స రం ఎన్డీఏ విడుదల చేసిన పరీక్షా ఫలితాలపై పేపర్ లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలోఎన్ఎస్‌యుఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఫోటోరైటప్ః నీట్ పరీక్షని రద్దుచేసి మరోసారి నిర్వహించాలని నిరసన తెలుపుతున్న ఎన్ఎస్‌యుఐ నాయకులు(2)

## రాజంపేట డివిజన్లో నేడు విద్యుత్ అంతరాయం

రాజంపేట అర్బన్, జూన్ 13 ప్రభాతవార్త
రాజంపేట పరిసర ప్రాంతాలలో గురువారం విద్యుత్ అంతరాయం ఉంటుందని ఎడిఇ సురేంద్రనాథ్ ఒక ప్రకటనలో తెలిపారుబ్రాహ్మణపల్లి సబ్ స్టేషన్లో 220 కేవీ లైన్ మారుస్తున్న కారణంగా రాజంపేట టౌన్, పుల్లంపేట మండలంలోని రెడ్డిపల్లి, బావికాడపల్లి, వత్తలూరు, పుత్తన వారి పల్లి, దలవాయిపల్లి , కొండ్లపల్లి పల్లి సబ్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి అన్ని గ్రామాలకు ఉదయం 06.00 గంటల నుంచి మధ్యాహ్నం 02.00 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.తాళ్లపాక, ఆకేపాడు, హ చెర్లో పల్లి, కట్ట కింద పల్లి, ఎస్ ఆర్ పాలెం, బ్రాహ్మణపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామల కు మధ్యాహ్నం 02.00 గంటల నుంచి సాయంత్రం 06.00 గంటల వరకు విద్యుత్ కు అంతరాయం ఉంటూందన్నారు. వినియోగ దారులు విద్యుత్ సంస్థకు సహకరించ వలసినదిగా ఆయన కోరారు.

## రాజంపేటలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ శాఖ ప్రారంభం

రాజంపేట అర్బన్, జూన్ 13 ప్రభాతవార్త
రాజంపేట పరిసర ప్రాంత ప్రజలకు మెరుగైన బ్యాంకింగ్ సేవలు అందించేందుకే కొత్త శాఖ ప్రారంభించినట్లు పంజాబ్ నేషనల్ బ్యాంక్ విజయవాడ సర్కిల్ హెడ్ అభిజిత్ సిన్హా తెలిపారు. రాజంపేట పట్టణం అర్ఎస్ రోడ్డులో దీప్ లాడ్జ కాంప్లెక్స్ లో పంజాబ్ నేషనల్ బ్యాంక్ నూతన శాఖను అభిజిత్ సిన్హా బుదవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద రెండో జాతీయ బ్యాంకు పి ఎన్ బి అన్నారు. గ్రామీణ,పట్టణ ప్రాంతాల ప్రజలకు అవసరమైన అన్ని బ్యాంకింగ్ సేవలను అంకితభావంతో అందిస్తామని పేర్కొన్నారు. ప్రజలు తమ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో భవన యజమాని ఎబి రామ్మోహన్ రెడ్డి, బ్రాంచ్ మేనేజర్ ఎస్. సుబ్రహ్మణ్యం, అడ్వకేట్ నాగ సుధాకర్ రెడ్డి, ముక్కా విజయ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.
ఋ-



1 : రాజంపేటలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ ప్రారంభిస్తున్న సర్కిల్ హెడ్అభిషిత్ సిన్హా

## ఫైరవీలుకు ప్రయత్నాలు చేస్తున్న ఫెవికాల్ ఉద్యోగులు.



రైల్వేకోడూరు, జూన్ 12, ప్రభాతవార్త:
రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఎంతోకాలంగా బదలీ అయిన కాకుండా స్థానాన్ని పదిలం చేసుకుంటున్న ఉద్యోగస్తులు నూతనంగా వచ్చిన ప్రభుత్వంలోని సంబంధిత రాజకీయ నాయకులకు అప్పుడే మొక్కు బడులు చెల్లుబడులు చేసే ప్రయత్నంలో ముమ్మరంగా రైల్వేకోడూరు లోని ఉద్యోగస్తులు ప్రయత్నాలు చేస్తున్నారని నియోజకవర్గంలో భారీగా వినబడుతున్నాయి.ఇంతకాలంగా ఎంతోమంది బదిలీ కాకుండా ఈ ప్రాంతంలోనే పనిచేస్తూ కదలిక లేకుండా ఉంటున్నారు.అయితే గత ఎన్నికల ఫలితాల సందర్బంగా నూతన ప్రభుత్వం ఏర్పడిన విషయం సందర్బంగా నియోజకవర్గంలోని అత్యంత ముఖ్యమైన రాజకీయ నాయకులకు వత్తాసు పలుకుతూ వారి శరణు కోరుతున్నారు.అయితే నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఈ ప్రభుత్వం అటువంటి పైరవీలు చెల్లవని బహిరంగా కొంతమంది చర్చించుకుంటున్నారు.నియోజకవర్గంలో =ఐదే మండలాల పోలీసులు పంచాయతీరాజ్ హౌసింగ్ ఎంపీడివో వెలుగు తదితర కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది ఫెవికాల్ వీరులుగానే ఉంటున్నారు.కాదా నీ ప్రాంతానికి అలువాటుపడ్డ ఉద్యోగస్తులు భారీ నగదు చెల్లించైనా ఫెవికాల్ వీరులను ఈ నియోజకవర్గము నుండి బయట ప్రాంతానికి వెళితే అభివృద్ధిలో ఎటువంటి లోటుబాట్లు లేకుండా జోరుగా పని సాగుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు త్వరలో జరగబోయే బదిలీలు వీరులను తప్పక మారిస్తే నియోజకవర్గంలో మంచి పరిపాలన సాగుతుందని నియోజకవర్గ రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

